ప్రజాశక్తి
బుధవారం 5 మార్చి 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



పన్ను వసూళ్లపై సమీక్ష

ప్రజాశక్తి -నెల్లూరు : నగర పాలక సంస్థ పరిధిలో ఏడాది మార్చి చివరికి బకాయిదారులంతా పన్నులను చెల్లించేలా విస్తతంగా ప్రచారం నిర్వహించాలని అదనపు కమిషనర్ వై.ఓ. నందన్ రెవెన్యూ విభాగం సిబ్బందిని ఆదేశించారు. నగర పాలక సంస్థ రెవెన్యూ విభాగం అధికారులు, సచివాలయ అడ్మిన్ కార్యదర్శులతో కమాండ్ కంట్రోల్ విభాగంలో మంగళవారం వారాంతపు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ అన్ని రకాల ప్రచార మాధ్యమాలు, ఆటోల ద్వారా అన్ని డివిజన్లలో ప్రచారాన్ని నిరంతరం నిర్వహించి వంద శాతం లక్ష్యాలను సాధించాలని సూచించారు. నగరవ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో ప్రత్యేక పన్ను వసూళ్ల కౌంటర్లను ఏర్పాటు చేసి సంబంధిత రెవెన్యూ అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. పన్నుల వసూళ్లకై వార్డు సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులను సమన్వయం చేసుకొని తాగునీటి కొళాయిల కనెక్షన్ తొలగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.



మాట్లాడుతున్న అదనపు కమిషనర్ నందన్

విద్యార్థులకు యాజమాన్యం బెదిరింపులు..!

తమ బంగారు భవిష్యత్తు కోసం ఆందోళనకు దిగిన ప్రియదర్శిని ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థులను యాజమాన్యం బెదిరింపులకు దిగుతోంది. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులుగా, విదేశాలకు వెళ్లి స్థిరపడాలని భావించిన కలలు ప్రశ్నార్థకంగా మారిపోయాయి. గత నెల 24న విద్యార్థులు మెరుపు సమ్మె చేశారు. సాయంత్రం 4 నుంచి రాత్రి 10 గంటల వరకు కాలేజీ వద్ద ధర్నా చేశారు. వారం రోజుల పాటు కాలేజీకి సెలవులు ప్రకటించారు. సోమవారం కాలేజీ పునఃప్రారంభించగా విద్యార్థుల సమస్యలను పక్కన పెట్టేశారు. నారాయణ పేరు చెప్పి ఫ్యాకల్టీస్, విద్యార్థులను భయాందోళనకు గురిచేస్తున్నట్లు తెలిసింది. ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని విద్యార్థులకు న్యాయం చేయకపోతే వారి బంగారు భవిష్యత్తు అతాకులతమయ్యే ప్రమాదం కనిపిస్తోంది.

ప్రియదర్శిని నియంత పోకడలు -'నారాయణ' పేరుతో హల్‌చల్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు నగరంలోని కనుపర్తిపాడు వద్ద ప్రియదర్శినీ ఇంజినీరింగ్ కాలేజీ సమస్యలతో సతమతమవుతోంది. కొద్ది రోజులుగా కాలేజీ రిపిటేషన్ పడిపోతోంది. ఈ ఏడాది మొదటి సంవత్సరంలో కేవలం 11 మంది విద్యార్థులు మాత్రమే చదువుతున్నారు. ఒక సెక్షన్‌లో కేవలం ఒక్క విద్యార్థి ఉన్నట్లు సమాచారం. రెండో సంవత్సరం 100 మంది, మూడో సంవత్సరం 280 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని తెలిసింది. ఫైనల్ విద్యార్థులు కాలేజీకు రావడం మానేశారు. ఇటీవల ప్రభుత్వానికి చెల్లించాల్సిన బకాయిలుం డడంతో అధికారులు కాలేజీ మెయిన్ బ్లాక్‌ను సీజ్ చేశారు. ప్రస్తుతం ఉన్న విద్యార్థుల వద్ద ఫీజులు కట్టించుకుంటున్నా వారికి హాల్‌టికెట్స్ సకాలంలో ఇవ్వడం లేదని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ఒప్పందానికన్నా అధిక ఫీజులు వసూళ్లు చేస్తున్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హాస్టల్ నిర్వహణ సరిగా లేకపోవడం, అధ్యాపకులు అతితక్కువ మంది మాత్రమే ఉండడం, సరిగా క్లాస్‌లు నిర్వహించకపోవడం, దొడ్డి దారిలో అప్పుడప్పుడు క్లాస్‌లు నిర్వహిం చడం, విద్యార్థులు ఆగ్రహంతో ఉన్నారు.

విద్యార్థుల మెరుపు సమ్మె... వారం కాలేజీ బంద్..!

ప్రియదర్శిని ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థులు గత నెల 24న మెరుపు సమ్మె నిర్వహించారు. సాయంత్రం 4.20 నుంచి రాత్రి 10 గంటల వరకు ఆందోళనకు నిర్వహించారు. పోలీసు, యాజమాన్యం విద్యార్థులు చర్చలు జరిపారు. వారం రోజుల్లో సమస్యలు పరిష్కరిస్తామని, తల్లిదండ్రులతో మాట్లాడుతామని ఎలాంటి ఆందోళన చెందొద్దని విద్యార్థులను సముదాయించారు. అనంతరం వారం రోజులు కాలేజీ, హాస్టల్‌ను మూతవేశారు. సోమవారం నుంచి కాలేజీ మళ్లీ ప్రారంభించారు. అప్పటి నుంచి విద్యార్థులను భయాందోళనకు గురి చేస్తున్నట్లు సమాచారం ఎవరు ఆందోళనకు నాయకత్వం వహించారు. విద్యార్థులు, ఫ్యాకల్టీస్‌ను గురించి వారిపైన చర్యలకు దిగుతున్నట్లు తెలుస్తోంది. సుమారు 500 మంది విద్యార్థులు భవిష్యత్తు ఇప్పుడు ప్రమాదకరంగా మారింది. ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని సమస్యను సర్దుబాటు చేయకపోతే మరింత ఇబ్బందులు గురికానున్నారు.

ఇటీవల కాలేజ్ వద్ద ఆందోళన నిర్వహిస్తున్న విద్యార్థులు (ఫైల్)

'నారాయణ' పేరుతో హల్‌చల్..!

ప్రియదర్శిని కాలేజీ యాజమాన్యం, విద్యార్థులను, ఫ్యాకల్టీస్‌ను బెదిరి ంపులకు దిగుతున్నట్లు తెలిసింది. ఇక్కడ పనిచేస్తున్న బ్రహ్మయ్య అనే ఫ్యాకల్టీని పక్కన పెట్టినట్లు సమా చారం. కాలేజీను నారా యణ సార్‌కు అమ్మేశామని, తమకు ఏమీ సంబంధం లేదని, మీకేమైనా కావాలంటే నారా యణతో మా ట్లాడు కోవచ్చు నంటూ భయ భ్రాంతులకు గురి చేస్తున్నట్లు తెలిసింది. సమ్మెలో ఉధృతంగా పాల్గొన్న కొందరు విద్యార్థులు, ఫ్యాకల్టీస్‌ను ఏదో కారణంతో ఇబ్బందులు పెట్టడానికి సిద్ధమైనట్లు సమాచారం. ఏ విషయమైనా విద్యార్థులతో మాట్లాడి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. యాజమాన్యం ఎన్ఒసి ఇవ్వడం లేదా ఏదైనా కాలేజీకు అటాచ్ చేయడం చేయాల్సి ఉంది. ఉన్నతాధికారులు ఏం చేస్తారో చూడాలి.

రైతులపై ప్రభుత్వానికి చిత్తుశుద్ధి లేదు

- దిష్టిబొమ్మల్లా కొనుగోలు కేంద్రాలు
- 8 నుంచి ప్రజా చైతన్య యాత్రలు
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి -నెల్లూరు

రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధిలేదని, ఈ కారణంగానే వ్యవసాయ రంగం తీవ్రమైన సంక్షోభంలో చిక్కుకుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం నగరంలోని డాక్టర్ రామచంద్రా రెడ్డి భవన్లో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరువు, వర్షాభావం తోటి పంట దిగుబడి తగ్గిపోయిం దన్నారు. పండించిన పంటకు గిట్టుబాటు ధరలు లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో వ్యవసాయ రంగానికి అవసరమైన మేర నిధులు కేటాయించకుండా శర గోపురం పెట్టిందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో పుట్టికి రూ.22 వేలకు పైగా మద్దతు ధరగా ప్రకటిస్తే ,కూటమి ప్రభుత్వం రూ.17వేలు మద్దతు ధరగా ప్రకటించిందన్నారు. గతేడాదితో పోల్చు కుంటే ఈ ఏడాది రూ. 5 వేలు తగ్గిందని, ఎకరాకు రూ.10వేల వరకు రైతాంగం నష్టపోతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఇలా నష్టపోతుంటే ప్రభుత్వం పట్టించుకోకుండా దిష్టిబొమ్మల్లాగా రైతు సేవా కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. జిల్లాలో పర్యటించి రైతులతో మాట్లాడి వాళ్ల కష్టసుఖాలు తెలుసుకోవాల్సిన వ్యవసాయ శాఖ మంత్రి దానిని విస్మరించి అసెంబ్లీలో ప్రకటనలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. గ్రామాలను సందర్శించకుండా రైతులతో మాట్లాడకుండా అసెంబ్లీలో ప్రకటనలు చేస్తే వ్యవసాయంలో నెలకొన్న సంక్షోభాన్ని నివారించలేమన్నారు. ఇక మిర్చి రైతుల పరిస్థితి చూస్తే,. గతేడాది క్వింటాలు రూ.23వేలు పలికిందన్నారు ఈ ఏడాది రూ.9 వేలు నుంచి రూ.10 వేలకు అమ్ముకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. టిడిపి ప్రభుత్వం కారం లేకుండానే రైతుల కళ్లల్లో నీళ్లు తెప్పిస్తుం దన్నారు. మార్కెట్లో టమోటా ధర రూ.3లు, శనగ, పత్తి, పొగాకు ధరలు గతేడాదితో పోల్చుకుంటే గణనీయంగా పడిపోయాయన్నారు. రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం ఏమి చేస్తుందని ప్రశ్నించారు. కంటిలో నలుసు లాగా రూ.300కోట్లతో ధరల సమీకరణ నిధి ఏర్పాటు చేశామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఇదే ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు రూ.2 వేల కోట్లు కేటాయించిందన్నారు. నూటికి 60 శాతం మంది ఉన్న రైతాంగానికి మాత్రం రూ.300 కోట్లు, నలుగురు ఉండే కార్పొరేట్ కంపెనీలకు రూ.2వేల కోట్లు కేటాయించడం ఎంతవరకు న్యాయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్లను ఉద్ధరించడం తప్ప సామాన్య ప్రజలకు సేవ చేసేది కాదన్నారు. ప్రజలకు ఇచ్చే సంక్షేమ పథకాలలో కోత... రైతులకు ఇచ్చే నిధుల్లో కోత... వ్యవసాయ రంగానికి ఇచ్చే నిధుల్లో కోత... ఇలా కోతలు, వాతలు ప్రజలకు.. బహుమతులు నజరానాలు కార్పొరేట్ కంపెనీలకు ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. కార్పొరేట్ కంపెనీలకు వరాలు కురిపించిన ప్రభుత్వం కార్మికులకు కనీస వేతనం ఎందుకు అమలు చేయడం లేదన్నారు. పార్టీ నాయకులకు లాభం చేకూర్చాలన్న ఆలోచనతో ఆప్కాస్ విధానాన్ని రద్దు చేసి ప్రయివేట్ ఏజెన్సీలకు అప్పగిస్తామని ప్రభుత్వం చెప్పడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వ ఖజానా ఖాళీగా ఉందంటే దాన్ని భర్తీ చేసేందుకు మంత్రులు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర ముఖ్యమంత్రి వారి జీతాలను తగ్గించుకోవాలని హితవు పలికారు. ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాలు ఈ ప్రభుత్వం విస్మరించిం దన్నారు. విద్యుత్ ఛార్జీల పెంపుదల, స్మార్ట్ మీటర్ల బిగించడాన్ని వ్యతిరేకిస్తూ ప్రజా చైతన్య యాత్రల పేరుతో సిపిఎం ఈనెల 8వ తేదీ నుంచి కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. 22వ తేదీన ధర్నాలు, ర్యాలీలు నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. స్మార్ట్ మీటర్ల బిగింపును ప్రజలు తిరస్కరించాలని పిలుపునిచ్చారు.. ప్రజా రంజక పాలన చేయడంలో టిడిపి విఫలమైం దన్నారు. ఎంఎల్‌సి ఎన్నికల్లో ప్రభుత్వాధికారులు వ్యవహరించిన తీరు అపహాస్యానికి గురిచేస్తుం దన్నారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎవి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు



మాట్లాడుతున్న చంద్రశేఖర్

పొగాకు రైతులకు శిక్షణ

ప్రజాశక్తి -వలేటివారిపాలెం :పొగాకు బోర్డు కందుకూరు రెండో వేలం కేంద్రం పరిధిలోని శాకవరం గ్రామంలో సిరి. ఎఫ్‌సిఆర్ -15 వంగడాల మధ్య ఉత్పత్తి, నాణ్యత లో పోలిక అనే అంశం మీద రైతులకు , సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వేలం నిర్వహణ అధికారి చంద్ర శేఖర్ మాట్లాడుతూ ఆకు అల్లిక సమయంలో టార్పాలిన్ పట్టాలు విడిగా వాడాల న్నారు. గ్రేడింగ్ సమయంలో దుస్తులను అందు బాటులో ఉంచుకుని అన్యపదర్దాలను అందులో వేయాలని సూచించారు. క్యూరింగ్‌ల వారీగా పొగాకు మండెలు పెట్టుకోవాలన్నారు. గ్రేడ్ లు వారీగా మార్కెట్ ఉంటుంది కాబట్టి బేల్స్ కూడా అలానే కట్టుకోవాలి తెలిపారు. ఐటిసి వేంకటేశ్వర రావు, మేనేజర్ ఉన్నం శ్రీనివాస రావు, పొగాకు బోర్డు సిబ్బంది ఉన్నారు.

మాట్లాడుతున్న ఆనంద్‌కుమమార్

వ్యాధి నివారణకు సూచనలు

ప్రజాశక్తి -కందుకూరు : ఎన్‌టిఆర్ కాలేజీ అఫ్ వెటరినరీ సైన్స్, గన్నవరం -మైక్రో బయాలజీ వారి ఆధ్వర్యంలో కందుకూరు డివిజన్ ఆఫీస్‌లో షెడ్యూల్ కులాలకు సంబంధించిన సన్న జీవాల రైతులకు జీవాల కాలి పుండు వ్యాధికి తీసుకోవాల్సిన తీసుకోవలసిన జాగ్రత్తలను మైక్రోబయాలజీ హెడ్ ఆనంద్ కుమార్ వివరించారు, కాలి పుండు వ్యాధి జనవరి మాసంలో వస్తుందన్నారు. వ్యాధి నివారణకు పలు సూచనలు చేశారు. ఉప సంచాలకులు శ్రీధర్ రావు, సహాయ సంచాలకులు శ్రీనివాలుసులు, పశు వైద్యులుశ్రీకాంత్, సుధాకర్ రైతులు పాల్గొన్నారు.

లైన్లమెన్లను సత్కరిస్తున్న దృశ్యం

లైన్‌మెన్లకు సన్మానం

ప్రజాశక్తి -కందుకూరు : లైన్‌మెన్ డేని పురస్కరించుకుని మాచవరం సబ్‌స్టేషన్‌లో మాచవరం ఎంపిటిసి "దండే కోటేశ్వరరావు, క్రిష్టపాటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మాచవరం లైనమన్ ప్రసాద్, మోపాడు లైన్‌మెన్ గద్దె గోపి, కందుకూర్ టౌన్ లైన్మెన్ % నాగేశ్వరావులను సన్మానించారు. మాజీ సర్పంచ్, కావలి వశిష్ఠ జూనియర్ కాలేజీ డైరెక్టర్ సురేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఇర్ల శ్రీనివాసులుపాల్గొన్నారు. విద్యుత్ సిబ్బందికి లైన్‌మెన్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కళ్యాణ్ చక్రవర్తి, రసూల్. దండే రవి కుమార్, కృష్ణారెడ్డి, కొండలు ఖాదర్ బాషా ఉన్నారు.

పార్కుల నిర్వహణపై సమీక్ష

ప్రజాశక్తి - నెల్లూరు : నగర పాలక సంస్థ పరిధిలోని ప్రజా పార్కుల నిర్వ హణలో ప్రముఖ వ్యాపార సంస్థలను, ప్రైవేటు ఏజెన్సీలను భాగస్వాములను చేస్తూ పార్కుల నిర్వహణ మార్పులు తీసుకొస్తామని అదనపు కమిషనర్ వై.ఓ.నందన్ తెలిపారు. నగరానికి చెందిన వివిధ ప్రముఖ వ్యాపార సంస్థలకు చెందిన ప్రతినిధులు, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికా రులు, ఉద్యాన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ లతో సమీక్ష సమావేశాన్ని కార్పొరేషన్ కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో మంగళవారం నిర్వహించారు. అదనపు కమిషనర్ వారితో మాట్లాడుతూ ప్రైవేటు ఏజెన్సీల ఆధ్వర్యంలో ప్రతి పార్కులో నూతనంగా వాచ్ మెన్, గార్డెనర్ లను నియమించి పార్కుల నిర్వహణను మరింత ప్రణాళిక బద్ధంగా చేపట్టనున్నామని తెలిపారు. నగర పాలక సంస్థ పరిధిలోని మొత్తం 64 పార్కులకు గాను 36 ప్రజాపార్కుల నిర్వహణలో భాగస్వామ్యం చేసేందుకు ప్రైవేటు ఏజెన్సీలను సిద్ధం చేస్తున్నామని, మరికొద్ది రోజుల్లో ఇతర ఏజెన్సీల నుంచి కూడా అనుకూలమైన స్పందన ఆశిస్తున్నామని అదనపు కమిషనర్ తెలిపారు. నగర పాలక సంస్థ ఉద్యాన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రదీప్ కుమార్, ఇంజనీరింగ్ విభాగం ఈ.ఈలు శ్రీనివాసరావు, శేషగిరిరావు, డి.ఈ సుధేష్ణ, లలిత జ్యువెలర్స్, చందన బ్రదర్స్, శుభమస్తు షాపింగ్ మాల్, యాక్ట్ సిటీ ఛానల్, జోయ్ అలుకాస్, సౌత్ ఇండియా షాపింగ్ మాల్, డి.ఆర్. ఉత్తమ్ హోటల్ తదితర వ్యాపార సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అదనపు కమిషనర్ నందన్

విద్యార్థులకు నగదు బహుమతులు అందజేత

పార్థసారథిని సన్మానిస్తున్న ఉపాధ్యాయ బృందం

ప్రజాశక్తి - లింగసముద్రం

విద్యార్థులు బాగా చదువుకొని లక్ష్యం వైపు అడుగులు వేస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ప్రవాసాంధ్రుడు,పాఠశాల పూర్వ విద్యార్థి కదిరి పార్థసారథి అన్నారు. మంగళవారం మధ్యాహ్నం కమ్మిశెట్టి రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఉమ్మడిశెట్టి మాధవరావు అధ్యక్షతన జరిగిన నీలకంఠ శాస్త్రి మెమోరియల్ మెరిట్ అవార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. 2000-01వ సంవత్సరం నుంచి తనకు చదువు చెప్పిన గణిత ఉపాధ్యాయుడు నీలకంఠ శాస్త్రి పేరు మీదుగా చదువుల్లో రాణిస్తూ మంచి ప్రతిభ కనబరిచి ప్రథమ ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు నగదు బహుమతిని పార్థసారథి అందజేస్తున్నారు. ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ చదువు చెప్పిన గురువులను, జన్మనిచ్చిన తల్లిదండ్రులను ఎప్పటికీ మర్చిపోకూడదని విద్యార్థులకు సూచించారు. కష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చన్నారు. పోటీతత్వంతో చదివినప్పుడే మెరుగైన ఫలితాలతో పాటు ,తాను అనుకున్న లక్ష్యం వైపు అడుగులు వేసే అవకాశం వస్తుందన్నారు. ప్రధానోపాధ్యాయులు మాధవరావు మాట్లాడుతూ పార్థసారథి గురువుగారైన నీలకంఠ శాస్త్రి పేరు మీదుగా 25 ఏళ్ల నుంచి అవార్డులు ఇవ్వడం గర్వించదగ్గ విషయమన్నారు.మొగిలిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.సూర్య ప్రకాష్ రావు మాట్లాడుతూ తల్లిదండ్రులను గురువులను గౌరవించాలన్నారు. అనంతరం గత విద్యా సంవత్సరంలో మూడు, నాలుగు, ఐదు, ఆరు,ఏడు, ఎనిమిది,తొమ్మిది తరగతుల్లో రాణించిన విద్యార్థులకు ప్రథమ ద్వితీయ బహుమతులను అందజేశారు. 10వ తరగతి పరీక్షల్లో ప్రథమ ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు కదిరి వెంకట్రావు బహుమతులను అందజేశారు. మొదటి బహుమతి 7500,రెండవ బహుమతి 5000 రూపాయలను విద్యార్థులకు అందించారు. మొగిలిచర్ల హెచ్ఎం కే.సూర్య ప్రకాశరావు, ఉపాధ్యా యులు ఎం.కొండయ్య ,కె.ప్రభాకర్,కె .వెంకటేశ్వర్లు,కదిరి నరసింహారావు, పాఠశాల పూర్వ విద్యార్థి కదిరి వెంకటేష ఉ,పాధ్యాయులు ఉన్నారు.

నగదు బహుమతులు అందజేస్తున్న పార్థసారథి

విద్యార్థినులకు వక్తృత్వ పోటీలు

ప్రజాశక్తి -నెల్లూరు :అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాలులో పాఠశాల, కళాశాల విద్యార్థినులకు వక్తృత్వపు పోటీలు నిర్వహించారు. ఎస్‌పి జి.కష్ణకాంత్ ఆదేశాల మేరకు, అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సి హెచ్ సౌజన్య సూచనల మేరకు, నగర డి ఎస్ పి సింధు ప్రియ ఆధ్వ ర్యంలో ఈ పోటీలు నిర్వహించారు. సోషల్ మీడియాలో మహిళల గోప్యతకు డిజిటల్ భద్రత అవసరం, ఆత్మరక్షణ అనేది ఒక ఎంపిక కాదని.. అవసరం, మహిళల కు సురక్షితంగా పనిచేసే ప్రదేశం-వేధింపులపై మౌనాన్ని వీడడం, బహిరంగ ప్రదేశాల్లో మహిళలు సురక్షితం-సవాళ్లు పరిష్కారాలు, అనే అంశాలపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. అడిషనల్ ఎస్‌పి మాట్లా డుతూ సమాజంలోని మహిళలో ఆత్మస్థైర్యా న్ని, మహిళల శక్తిని, స్వీయ రక్షణ సామర్థ్యాన్ని పెంపొందించడమే ప్రధాన ధ్యేయంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రతిఏటా నిర్వహిస్తునున్నట్లు తెలిపారు. మహిళా సమస్యల పరిష్కారానికి విద్యార్థుల ఆలోచనలు, వారి నైపుణ్యం వెలికితీయడానికి ఇటువంటి పోటీలు దోహదపడతాయన్నారు.విజేతలకు మహిళా దినోత్సవం రోజున బహు మతులు అందజేస్తామన్నారు. అడిషనల్ ఎస్‌పి (అడ్మిన్) సి హెచ్. సౌజన్య , నగర డి ఎస్ పి సింధు ప్రియ, మహిళా పోలీస్ స్టేషన్ సిఐ సుబ్బారావు , డిటిసి సిఐ నాగేశ్వరమ్మ , ఆర్ఐ వెల్ఫేర్ , రాజారావు, జడ్జిలుగా సీనియర్ లెక్చర్స్ వ్యవహరించారు.

మాట్లాడుతున్న అడిషనల్ ఎస్‌పి సౌజన్య

మాట్లాడుతున్న ఎస్ఇ వి విజయన్

లైన్‌మెన్ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి -నెల్లూరు

విద్యుత్ సంస్థకు ఆపరేషన్, మెయింటినెన్స్ సిబ్బంది ఫిల్లర్ లాంటి వారని పర్యవేక్షక ఇంజినీర్ వి.విజయన్ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని విద్యుత్ భవన్‌లోని స్కాడా బిల్డింగ్‌లో లైన్ మ్యాన్ దినోత్సవ వేడుకలను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టౌన్ ఎం. శ్రీధర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా పర్యవేక్షక ఇంజనీర్ వి.విజయన్ హాజరై మాట్లాడారు. మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జాతీయ భద్రతా వారోత్సవాలలో భాగంగా మార్చి 4 వ తేదీని లైన్ మ్యాన్ దినోత్సవం గా పరిగణించబడుతుందన్నారు. విద్యుత్ సిబ్బంది ఉద్యోగం చాల జాగ్రత్తగా చేయాలని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా టౌన్ డివిజన్‌లోని 12 సెక్షన్లలో ఒక్కొక సెక్షన్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ఉత్తమ సేవా పురస్కారం అందజేశారు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్స్ అశోక్, సునీల్, కిరణ్ ఉన్నారు.

హాల్ టిక్కెట్ల సమస్యను పరిష్కరించాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - నెల్లూరు

జిల్లాలోని అనేక, ప్రయివేటు, కార్పొరేట్ కళాశాలల విద్యార్థులకు హాల్ టిక్కెట్లను అందించకుండా వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ఈ సమస్యకుకు అధికారులు పరిష్కారం చూపాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది.ఈ మేరకు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు వెన్ను.నరేంద్ర మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. విక్రమ సింహపురి యూనివర్సిటీ పరిధిలోని అన్ని డిగ్రీ కళాశాలల విద్యార్థులకు ఈనెల 5వ తేదీ నుంచి నాలుగో సెమిస్టర్ పరీక్షలు ప్రారంభమ వుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో హాల్ టిక్కెట్లను ఇవ్వాలన్నారు. ప్రభుత్వం విద్యా ర్థులకు విద్యావసతి దీవెన బకాయిలు ఇప్పటి వరకు విడుదల చేయలేదన్నారు.

గుడ్లూరు రూరల్లో..

పలుచోట్ల పొలం పిలుస్తోంది..

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్

మండలంలోని చేవూరు, రావూరు రైతు సేవా కేంద్రాలలో మండల వ్యవసాయ అధికారి బి. రవికుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని రవికుమార్ తెలిపారు.

ప్రజాశక్తి -సైదాపురం :మండలంలోని చీకవోలు గ్రామంలో పొలం పిలుస్తుంది గ్రామసభ మండల వ్యవసాయ అధికారిణి హైమావతి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం డి సి ఎం స్,ఆఫీస్ టెక్నికల్ అసిస్టెంట్ విమల, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లకు వరి ధాన్యం కొనుగోలుపై శిక్షణ నిర్వహించారు. వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

సైదాపురంలో..

ఏ పదవులొద్దు..

- బిఎస్ఆర్ హాస్పిటల్ అండ్ ఎడ్యుకేషనల్ కమిటీ సొసైటీ చైర్మన్ బొమ్మిరెడ్డి తారకనాథరెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

వైసిపి అధినాయకత్వం తనకు ఇచ్చిన పదవిని తాను స్వీకరించలేనని, తనకు ఏ పార్టీ పదవులొద్దని బిఎస్ఆర్ హాస్పిటల్ అండ్ ఎడ్యుకేషనల్ కమిటీ సొసైటీ చైర్మన్ బొమ్మిరెడ్డి తారకనాథరెడ్డి ప్రకటన ద్వారా తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గ వైఎస్ఆర్ యువజన విభాగం అధ్యక్షుడిగా తనను నియమించారని పత్రికల ద్వారా గమనించానని అన్నారు. అయితే ఈ నిర్ణయం తన అనుమతి లేకుండా వ్యక్తిగతంగా తెలియజేయకుండా ఉందన్నారు. పార్టీ నాయకత్వం తనను గుర్తించి పరిగణలోకి తీసుకున్నందుకు వ్యక్తిగతంగా తాను గుర్తింపు ఇస్తున్నాను కానీ ఈ పదవిని మర్యాదపూర్వకంగా స్వీకరించకూడదని నిర్ణయించుకుంటున్నాని తెలిపారు. 2024 ఎన్నికల్లో తాను తన బాబాయి బొమ్మిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి వైసిపిలో ఉన్నందున ఆయన మద్దతుగా అప్పటి వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డికి మద్దతు తెలిపామన్నారు. తన మద్దతు పూర్తిగా తన వ్యక్తిగత కుటుంబ సంబంధాల ఆధారంగా ఇచ్చినదే కానీ ఏ రాజకీయ పార్టీ లేదా సిద్ధాంతాలకు అనుగుణంగా ఇచ్చినది కాదన్నారు. నేను రాజకీయాలకతీతంగా ఆత్మకూరు ప్రజలకు సేవ చేయడంలో విశ్వాసం, నమ్మకం ఉంచుతున్నానన్నారు. డాక్టర్ బొమ్మిరెడ్డి సుందరామిరెడ్డి మనువడిగా, డాక్టర్ బొమ్మిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి -డాక్టర్ షకీలా దంపతుల కుమారుడుగా, బొమ్మిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి అన్న కుమారుడుగా తన కుటుంబ సభ్యులు దశాబ్దాల తరబడి ఆత్మకూరు ప్రజల సేవలో ఉన్నారని తెలిపారు. వారి నిరంతర సేవా స్ఫూర్తిని తాను కొనసాగించాలనే ఆశయంతో సేవలకు ఎల్లవేళలా సిద్ధంగా ఉండేలా నిర్ణయించుకున్నానని తెలిపారు. మరొకసారి వైసిపికి తన వ్యక్తిగత గౌరవప్రదమైన గుర్తింపు ఇస్తున్నానన్నారు. అయితే తన నిజమైన లక్ష్యం రాజకీయ పదవులకు అతీతంగా ఉంటుందని తెలియజేస్తున్నానన్నారు. తాను ఎల్లప్పుడూ ఆత్మకూరు ప్రజల అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తానని, పదవులు హోదాలు తన సేవాభావాన్ని నిర్ణయించలేవన్నారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడం కోసం కృషి చేస్తానని తెలిపారు.

నిత్యావసరాలు వితరణ

ప్రజాశక్తి-కావలి : కావలి వడ్డీపాలెం కనక దుర్గమ్మ ఆలయం పక్కన నివాసం ఉంటుంటున్న నిరుపేద కోటేశ్వరీ, వెంకటేశ్వర్లు కుటుంబం ,ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇళ్లు పూర్తిగా దగ్ధమై, కట్టుబట్టలతో నిరాశ్రులయ్యారు. రత్నమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు, విశ్రాంత లెక్చరర్ ఎం.వి.ఎస్. ప్రసాద్ రావు విషయం తెలుసుకొని, వారి దాతృత్వంతో బి.వి.రత్నమ్మ పేరుపై కోటేశ్వరి కుటుంబానికి బియ్యం, నిత్యావసర వస్తువులు, వంటపాత్రలు, వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా రత్నమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు ఎం.వి.ఎస్. ప్రసాద రావు, విశ్రాంత వసతి గృహ సంక్షేమాధికారి షేక్.బాషా, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు అజిత్ బాబు, విశ్రాంత ఉపతహశీల్దార్ మెహబూబ్ శిరాజ్ బేగ్, సంయుక్త సేవాసంస్థ జి.సురేంద్ర, హ్యాపీ సేవాసంస్థ మనిబాషాలు హాజరై ఆ కుటుంబాన్ని ఓదార్చి, పరామర్శించి, మనోధైర్యాన్ని కల్పించారు.

50శాతం రాయితీ

ప్రజాశక్తి-కోవూరు : కోవూరు ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు పరిధిలోని విద్యుత్ వినియోగదారులు అదనపు లోడు క్రమబద్ధీకరణకు జూన్ 30 వరకు గడువు ఉందని, దీనిని వారు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు కె. రమేష్ చౌదరి అన్నారు. మండలంలోని పడుగుపాడు నేతాజీనగర్లోని ట్రాన్స్‌కో ఈఈ కార్యాలయంలో మంగళవారం ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు పరిధిలోని ట్రాన్స్‌కో డీఈలు, ఏఈలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గడువు తీరిపోయిన తర్వాత అదనపు లోడు ఉండి గుర్తిస్తే వినియోగదారులు వంద శాతం డెవలప్మెంట్ ఛార్జెస్ చెల్లించాలని తెలిపారు.

గీతాంజలి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-కోవూరు : నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలో మార్చి మొదటి వారంలో నిర్వహించిన జాతీయ స్థాయి స్పోర్ట్స్ టెక్ ఫెస్టివల్లో గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు వాలీబాల్ పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచారని కళాశాల కరస్పాండెంట్ ఎన్. సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు మంగళవారం కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ తమ కళాశాలకు చెందిన బీటెక్ విద్యార్థులు వాలీబాల్ పోటీల్లో పాల్గొని ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ కె. సందీప్ కుమార్ మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థులకు క్రీడల పట్ల ప్రాముఖ్యత ఇస్తున్నామన్నారు. ఇప్పటికే తమ విద్యార్థులు జాతీయ స్థాయిలో మంచి ప్రతిభ కనబరుస్తున్నారన్నారు. కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ పి. అశోక్ కుమార్, అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ అనిల్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం వెంగళరావు నగర్లోని సురేష్ క్యాటరింగ్ నిర్వాహకులు యెంద్లూరి సురేష్‌బాబు వారి తండ్రి యెంద్లూరి సుబ్బా నాయుడు 5వ వర్ధంతి సందర్భంగా మంగళవారం పెంకుల ఫ్యాక్టరీ చెరువుకట్ట గిరిజన కాలనీలోని పేదలకు సంయుక్త సేవాసంస్థ ద్వారా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో దాత యెంద్లూరి సురేష్ బాబు, యెంద్లూరి.లలిత్ కుమార్,దాత కుటుంబ సభ్యులు మహేష్, హరికృష్ణ, సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ యెంద్లూరి.సురేష్ బాబు తండ్రి జ్ఞాపకార్థంగా గిరిజన కాలనీలోని పేదలకు అన్నదానం చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా దాతకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు.

లైన్‌మెన్ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-దగదర్తి : స్థానిక విద్యుత్ కార్యాలయంలో లైన్‌మెన్ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ ఎఇ దస్తగిరి మాట్లాడుతూ విద్యుత్ సేవల నిరంతర కొనసాగింపులో లైన్‌మెన్‌ల ప్రాణాలు పోసే కీలక పాత్రను పోషిస్తున్న లైన్‌మెన్ వారి కృషిని సేవ వల్ల సామాజిక అభివృద్ధికి ఎంతగానో తోడ్పాటు అన్నారు. కష్టతరమైన పరిస్థితుల్లో పనిచేస్తూ ప్రజలకు అద్భుతమైన సేవలను అందిస్తున్నందుకు లైన్ మెన్‌లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమానికి డిప్యూటీ ఇఇ/ ఒఎన్‌డి అల్లూరు, ఎఇ, అల్లూరు టౌన్, ఎఇ/ఒఅల్లూరు రూరల్, ఎఇ/ బోగోలు, జెఇ/ఒఎన్‌డి అల్లూరు హాజరయ్యారు.

రైతులకు అవగాహన

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలోని హసనాపురం, చిరమన గ్రామాలలో ఆహార, పోషక పథకం ఎఫ్ఎన్ఎస్ శగన దినోత్సవాన్ని మండల వ్యవసాయ అధికారిణి రజని ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు దేవసేనమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులతో ఆమె మాట్లాడుతూ మానవుని అవసరాలకు ఆహార ధాన్యాలతో పాటు, పప్పుధాన్యాల అవసరమని, పప్పుధాన్యాల ఉత్పత్తి పెంచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషర్ వారిగా రైతులను ప్రోత్సహిస్తుందని, తద్వారా పప్పుధాన్యాల కొరత లేకుండా ఆహారం, పోషకాల ఉత్పాదకత పెంపొందించాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఎఇఒ చిరంజీవి, వివిఎ తులసి, పిహెచ్ఎ సంధ్యారాణి పాల్గొన్నారు.

నంది వాహనం బహూకరణ

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం ఎస్‌ఎపాలెం గ్రామంలోని శివాలయం విష్ణుశ్వరాలయానికి మాజీ సర్పంచ్, మాజీ రాష్ట్ర ఉపాధి హామీ కౌన్సిల్ మెంబరు కట్టెపల్లి భవాని, డాక్టర్ కట్టెపల్లి సింహాద్రిరావు దంపతులు రూ.1,70,000 విలువ గల కంచు నంది వాహనం బహూకరించారు. కార్యక్రమంలో గ్రామ మాజీ టిడిపి అధ్యక్షులు అన్నంగి బలరామయ్య, ఇష్టాటి చెంచురెడ్డి, మాజీ సర్పంచ్ అన్నంగి నాగమ్మ, శేషయ్య, రామలింగం, నాగార్జున రెడ్డి, అన్నంగి వెంకటరమణయ్య, అన్నంగి సుబ్బారావు, గోళ్ల హరిబాబు, పొంగులూరు అశోక్, గ్రామపెద్దలు తదితరులు పొల్గొన్నారు.

వైభవంగా కళ్యాణోత్సవం

ప్రజాశక్తి-జలదంకి : మండలంలోని అన్నవరంలో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం శ్రీ భూనీల సహిత శ్రీనివాసుని కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ ఆలయ రెండవ వార్షికోత్సవ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు విశేష హోమాలు స్వామివారి కల్యాణం నిర్వహించారు. నిర్వాహకులు అల్లి ప్రసాద్ - ప్రశాంతి, పునూరు మాలకొండ రెడ్డి- శ్రీవాణి, చేజర్ల శ్రీనివాసులురెడ్డి - నిరూప, అల్లి శ్రీనివాసులు - సుజాత దంపతులు శ్రీనివాసుని కల్యాణానికి పెళ్లిపెద్దలుగా వ్యవహరించారు. శ్రీనివాసాచార్యులు, శ్రీమన్ నారాయణం వెంకటరమణ దీక్షితులు, ఆలయ పూజారి భరత్ స్వామి వారి ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణాల నడుమస్వామివారి కల్యాణం అభిజిత్ ముహూర్తంలో స్వామివారి కల్యాణం జరిగింది. కార్యక్రమానికి పునూరు రామకృష్ణారెడ్డి, పునూరు మహేంద్ర రెడ్డి, మాలెపాటి కోటారెడ్డి, మల్లిశెట్టి మహేంద్ర, నరేష్, దేవరపల్లి చంద్రశేఖర్ రెడ్డి, అల్లి అశోక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

సమస్యలు గాలికొదిలేసిన ప్రభుత్వం

- సిపిఎం మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరావు విమర్శ

కొట్టుకుపోయిన బ్రిడ్జీ, మాట్లాడుతున్న మైపాటి కోటేశ్వరరావు

ప్రజాశక్తి- ఇందుకూరుపేట

ప్రజల సమస్యలను కూటమి ప్రభుత్వం గాలికి వదిలేసిందని సిపిఎం మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు దుయ్యబట్టారు. మండలంలోని గంగపట్నం పల్లిపాలెంలోని వంతెనను సిపిఎం నేతలతో కలిసి మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లిపాలెం గ్రామస్తులు ప్రమాదకరమైన జీవనాన్ని సాగిస్తున్నారన్నారు. అక్కడ బకింగ్‌హామ్ కాలువపై ఉన్న కేబుల్ బ్రిడ్జితో మత్స్యకారుల్లో భయం నెలకొందన్నారు. గంగపట్నం పల్లిపాలెంలో 350 మత్స్యకార కుటుంబాలు జీవిస్తున్నాయని, అక్కడ ఉన్న మత్స్యకారులు అందరూ సముద్రంలో వేటకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అంతేకాకుండా గ్రామంలో మరణించిన వారిని కననం చేయాలన్నా, సముద్రానికి వేటకు వెళ్లాలన్నా ప్రాణాలు అరచేతిలో పెట్టుకోనీ బకింగ్‌హామ్ కెనాల్‌ను దాటాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. పల్లెపాలెం గ్రామ వరణ్య నగర్ మత్స్యకారులు గ్రామంలోని బకింగ్ హామ్ కాలువపై ఉన్న వంతెన శిథిలావస్థలకు చేరుకొని కొన్ని నెలల క్రితం నేలకొరికిందని, ఇప్పటి వరకు ప్రజా ప్రతినిధులు గానీ, అధికారులు గానీ వంతెనపై దృష్టి సారించిన పాపాన పోలేదన్నారు. బకింగ్ హామ్ కాలువపై మత్స్యకారుల కోసం 2003లో అప్పటి టిడిపి ప్రభుత్వం రూ.20 లక్షలతో ఫిషర్స్ నిధులతో బ్రిడ్జి నిర్మించిందని, రెండు సంవత్సరాల క్రితం 2020లో గ్రామానికి చెరువు తెగి పెద్దఎత్తున వరద వచ్చి బ్రిడ్జి కొట్టుకు పోయిందన్నారు. దాంతో గ్రామంలో ఉన్న మత్స్య కారులందరూ తమకు నిర్మించాలని అధికారులని నాయకులను ఎన్నిసార్లు వేడుకున్న ఫలితం లేదన్నారు. వంతెన గురించి పాలకులు, అధికారులు ఎవరూ పట్టించుకోవడంతో నిత్యం మత్స్య కారులు బకింగ్ హామ్ కెనాల్‌ను దాటేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు, స్థానిక ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి వంతెన నిర్మాణంపై దృష్టి సారించి త్వరితగతిన చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆయనవెంట సిపిఎం కౌలు రైతు సంఘం నాయకులు వెన్ను వేణు, సిపిఎం నేతలు, తదితరులు పాల్గొన్నారు.

రూ.31 లక్షలు స్వాహా..

- డిపాజిటర్ల నగదును నొక్కేసిన పోస్టల్ ఏజెంట్

- పోలీసులకు ఫిర్యాదు చేసిన ఆరుగురు బాధితులు

న్యాయం చేయాలని కోరుతున్న బాధితురాలు

ప్రజాశక్తి-ఆత్మకూర్ అర్బన్

ఆత్మకూరు పట్టణంలో పోస్టల్ ఆఫీస్ పరిధిలో కొందరి ఖాతాదారుల అకౌంట్‌లోని నగదును ఏజెంట్ మాయం చేసిన ఘటన మంగళవారం వెలుగుచూసింది. ఏజెంట్‌గా పని చేస్తున్న షేక్ ఇమామ్ ఖాసీం ఖాతాదారులకు తెలియకుండా వారి అకౌంట్ నుండి డబ్బులు డ్రా చేసి తన సొంత అవసరాలకు వాడుకున్నట్లు సమాచారం. ఆత్మకూరు పట్టణానికి చెందిన దగుమాటి నారాయణరెడ్డి, అతని కుటుంబ సభ్యులకు చెందిన ఆరు పోస్టల్ ఖాతాల నుండి రూ.31లక్షలను వారికి తెలియకుండా వారి ఖాతాల నుండి డబ్బులు విత్ డ్రా చేసినట్లు బాధితులు తెలిపారు. ఎంతో నమ్మకంగా ఉంటూ వారి వద్ద నుండి పోస్టల్ డిపాజిట్లు చేయించేవాడని ఆ నమ్మకంతోనే అతని ద్వారా రూ.70లక్షలను తమ పోస్టల్ ఖాతాలలో డబ్బులు జమ చేశామన్నారు. గత మూడు సంవత్సరాలుగా ఖాతాదారులకు తెలియకుండా విడతల వారీగా వారి అకౌంట్లను డబ్బులు విత్‌డ్రా చేస్తూ వచ్చాడు. పోస్టల్ ఖాతాకు సంబంధించిన పాసుపుస్తకాలు కూడా ఏజెంట్ వద్దనే ఉండడంతో మోసాన్ని గ్రహించలేక పోయామన్నారు. బాధితులు ఎల్ఐసి కట్టడం కోసం కొంత డబ్బు అవసరమై పోస్టల్ ఏజెంట్‌ను డబ్బులు తీసుకురమ్మన్నారు. డ్రా చేసిన డబ్బులు ఇవ్వకపోయే సరికి అనుమానం వచ్చి వారి ఖాతాలను పరిశీలించుకోగా దాదాపుగా రూ.31లక్షలు ఖాతాల నుండి వారికి తెలియకుండా ఏజెంట్ డ్రా చేసినట్లు గ్రహించి న్యాయం చేయమని పోలీసులను ఆశ్రయించినట్లు బాధితురాలు తెలిపారు.

మాట్లాడుతున్న చర్చి కమిటీ సభ్యులు

ఎబిఎం చర్చి ఆస్తులు జోలికొస్తే చర్యలు

ప్రజాశక్తి-ఉదయగిరి

స్థానిక పట్టణంలోని బర్రెట్ మెమోరియల్ బాప్టిస్ట్ చర్చి ఆస్తుల జోలికి వస్తే చర్యలు తప్పవని విజయవాడ హైకోర్టు న్యాయవాది బిఎంసిబి కమిటీ సభ్యులు మంగళవారం హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు కోర్టు తీర్పు ఎబిఎం ఆస్తులపై సానుకూలంగా రావడంతో విజయవాడ హైకోర్టు న్యాయవాది చిలక చంద్రశేఖర్ ఒంగోలు ఫీల్డ్ నాయకులు గంగవరపు విజయభాస్కర్‌తో కలిసి బిఎంసిబి సంఘ సభ్యులు స్థానిక తహశీల్దార్ ఎం.సుభద్రకు సబ్‌ఇన్‌స్పెక్టర్ పోలీస్ స్టేషన్ కార్యాలలో వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ ఎబిఎం ఆస్తులు కొనరాదని గతంలో ఆస్తులు కొని రిజిస్టర్ చేసుకున్న అవి చెల్లవని తెలిపారు. కోర్టు ఉత్తర్వులు పాత కమిటీని తొలగించి నూతన కమిటీని ఎంపిక చేసుకోవాలని తెలిపారని అందులో భాగంగా నూతన కమిటీ ఏర్పాటు చేసి ఈ అప్పుడు ఎబిఎం ఆస్తులను కమిటీ సభ్యులతో నిర్ణయాలు జరుగుతాయని అంతవరకు ఎటువంటి అమ్మకాలు జరపరాదన్నారు. మూడు రాష్ట్రాల ఎబిఎం ఆస్తులపై మద్రాస్ హైకోర్టు తుది తీర్పు ఇచ్చిందన్నారు. ఎబిఎం చర్చి ప్రదేశాలలో అక్రమంగా కట్టడాలు సభలు సమావేశాలు నిర్వహిస్తే కోర్టు తీర్పును ఉల్లంఘించినట్లే అన్నారు. అట్టి వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం ఎబిఎం కాంపౌండ్ ఆవరణంలో విజయోత్సవ మహాసభ నిర్వహించారు. కార్యక్రమంలో నికెలదాబాద్, హైదరాబాద్, నెల్లెపల్లి సంఘాల నాయకులు స్థానిక బిఎంసిబి కమిటీ సంఘ సేవకులు అధికసంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రంలో పరిశీలన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పట్టణంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఏపీ రైతుసంఘం మండల ప్రధాన కార్యదర్శి, జిల్లా కమిటీ ఉపాధ్యక్షుడు లక్కు కృష్ణప్రసాద్ సందర్శించారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో కొనుగోలుకు కావాల్సిన ఏర్పాట్లను పరిశీలించారు. ధాన్యంలో ఉన్న తేమశాతాన్ని పరీక్షించే యంత్రం పరిశీలించారు. సిండికేట్ ఫార్మర్స్ సొసైటీ ఆత్మకూరు కార్యాలయంలోనే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఉందని, ఇంత వరకు ఏ రైతు కూడా ఈ కేంద్రంలో ధాన్యాన్ని అమ్ముకున్న పరిస్థితులు లేన్నారు. ప్రయివేట్ వ్యాపారస్తులు, దళారుల ద్వారా పుట్టి ఒకటికి రూ.18,200 వంతున కొనుగోలు చేస్తున్నారని, ప్రభుత్వం ప్రకటించిన రూ.19,500 కంటే రూ.1300 తక్కువగానే రైతులు విక్రయిస్తున్నారన్నారు. రైతులతో మాట్లాడితే తేమశాతం, మట్టిపెళ్లలు తదితర విషయాలు పరిగణలోనికి తీసుకోకుండా ప్రయివేట్ వ్యాపారస్తులు ధాన్యాన్ని కొనుగోలు చేయడం రైతులకు ధాన్యాన్ని ఆరబోసేందుకు నిల్వ చేసేందుకు సరైన స్థలాలు లేకపోవడం కొనుగోలు కేంద్రం వద్దకు ధాన్యాన్ని తొలుకుపోయే అవసరం లేకుండా ఉండడం గోతాలు కూలిలు తదితర అంశాలను వివరించారని తెలిపారు.

పరిశీలిస్తున్న లక్కు కృష్ణప్రసాద్

గృహ నిర్మాణాల కోసం దరఖాస్తులు

ప్రజాశక్తి-సీతారామపురం

మండలంలోని 14 పంచాయతీల పరిధిలోని గ్రామాల వారు ఇటీవల కొందరు ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 పథకం కింద నిరుపేదలు పక్కా గృహాల కోసం 803మంది దరఖాస్తు చేసుకున్నారని హౌసింగ్ ఎఇ కరిముల్లా తెలిపారు. ఈ పథకంలో ఎవరైతే అర్హత కలిగిన లబ్ధిదారులు ఉన్నారు వాళ్ల ఎస్‌సి, ఎస్‌టి, బిసి వారు అయితే కుల ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, పొజిషన్ పత్రం, ఒసి వారైతే ఆదాయ ధ్రువీకరణ పత్రం, పొజిషన్ పత్రం మండల కేంద్రంలోని హౌసింగ్ ఆఫీస్‌లో రెండు రోజులలోపు అందించాలని తెలియజేశారు. కార్యక్రమంలో హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ చెన్న రాయుడు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక బడ్జెట్‌లను ఎండగడుతూ

ప్రచారోద్యమం చేపట్టాలి

ప్రజాశక్తి-నెల్లూరు

2025-26 కేంద్ర, రాష్ట్ర బడ్జెట్‌లను ఎండగడుతూ ప్రచారోద్యమం చేపట్టాలని ఒపిడిఆర్ జిల్లా కార్యదర్శి ఆర్.శివశంకర్ పేర్కొన్నారు. పట్టణంలోని సండే మార్కెట్‌లోని ఒపిడిఆర్ కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు దువ్వూరి సుధాకర్‌రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి శివశంకర్ మాట్లాడుతూ దేశంలోని, రాష్ట్రంలోని పరిస్థితులపై చర్చించామన్నారు. జిల్లాలోని సామాజిక అంశాలపై చర్చించామని తెలిపారు. తీర్మానాలు చేశామన్నారు. ఈ బడ్జెట్ వాస్తవాలతో సంబంధం లేకుండా అతి అంచనాలతో కూడినదిగా ఉందన్నారు. ప్రజా సంక్షేమాన్ని నీరు గార్చే విధంగా ఉందన్నారు. వీటిని ఎండగడుతూ ప్రచారోద్యమాన్ని ఐక్య ఉద్యమాల ద్వారా చేయాలన్నారు. సోమశిల ప్రాజెక్టుకు మరమ్మతులు చేసి సాగునీరు సమృద్ధిగా అందించాలన్నారు. జిల్లాలో మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులను తక్షణం పూర్తి చేయాలన్నారు. పంటలకు గిట్టుబాటు ధరలు అందేటట్లు రాష్ట్ర ప్రభుత్వం తక్షణం జోక్యం చేసుకోవాలన్నారు. ధాన్యాన్ని మద్దతు ధరకే కొనుగోలు చేయాలన్నారు. అశ్లీల కార్యక్రమాలు, సారా, గంజాయి నివారించడంలో ప్రభుత్వాలు చిత్తశుద్ధిగా వ్యవహరించాలన్నారు. ఈ తీర్మానాలన్నింటిని ప్రజలలో ప్రచారోద్యమాన్ని ఐక్య ఉద్యమాలు కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో ఒపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్‌రావు, కమిటీ సభ్యులు దర్శిగుంట వెంకటరమణయ్య, సూరిపాక నారాయణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

తలసేమియా బాలలకు అండగా ఉంటాం..

ప్రజాశక్తి-కావలి

తలసేమియా వ్యాధి పీడిత బాలలకు రెడ్‌క్రాస్ అండగా ఉంటుందని రెడ్‌క్రాస్ తలసేమియా డేకేర్ సెంటర్ నిర్వహణ అధికారిణి డాక్టర్ రమ్య తెలిపారు. మంగళవారం వెంగళరావు నగర అర్బన్ హెల్త్ సెంటర్‌లో జరిగిన ఆశాదినం సందర్భంగా రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధిని గుర్తించడంపై సామాజిక ఆరోగ్య కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తలసేమియా పుట్టుకతో వచ్చే జన్యుపరమైన వ్యాధి అని అన్నారు. ఈ వ్యాధి ఉన్న పిల్లలకు బోన్మారో నుండి రక్తం ఉత్పత్తి కాదని, వారి ప్రాణాలు కాపాడాలంటే తరచూ రక్తం ఎక్కించాలన్నారు. సామాజిక ఆరోగ్య అధికారులు, కార్యకర్తలు తమ పరిధిలోని రక్తహీనత కలిగిన పిల్లలను కనిపెట్టి, రెడ్‌క్రాస్‌కు సమాచారమిస్తే, తాము వారికి వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, వ్యాధి ఉన్నవారికి ప్రతినెలా రక్తం ఎక్కించడంతోపాటు, మందులు, బలవర్ధక ఆహారం ఉచితంగా అందిస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థులకు హీమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. సామాజిక ఆరోగ్య కార్యకర్తలు, కార్యకర్తలు తమకు సహకరించాలని డాక్టర్ రమ్య కోరారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ తలసేమియా ఆసుపత్రి కన్వీనర్ కె.హరినారప రెడ్డి, సభ్యులు కల్లయ్య, అర్బన్‌హెల్త్ సెంటర్ల వైద్యధికారులు డాక్టర్ మేఘనాథ్, డాక్టర్ ఫరూక్, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ రమ్య

విద్యార్థినులకు వక్తృత్వ పోటీలు

ప్రజాశక్తి-వరికుంటపాడు

అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మండలంలోని తిమ్మారెడ్డిపల్లి జెడ్‌పి పాఠశాలలో మంగళవారం ప్రధానోపాధ్యాయులు పి.మాల కొండయ్య ఆధ్వర్యంలో ఎస్ఐ ఎం.రఘునాథ్ విద్యార్థినులకు నేటి సమాజంలో మహిళల పాత్ర వక్తృత్వ పోటీలు నిర్వహించారు. అందులో ప్రతిభ చూపిన విద్యార్థినిలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్నింటిలో ముందుండాలని ఎవరికి భయపడకుండా ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ఉండాలన్నారు. ఎక్కడికక్కడ మోసాలు జరుగుతున్నాయని తమను ఎవరైనా అరాచకం ఇబ్బంది పెడుతుంటే వెంటనే మీ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేయడం లేక 100 కాల్‌కు డయల్ చేసి సమాచారం ఇవ్వాలని అవగాహన కల్పించారు.

బహుమతులు అందజేస్తున్న ఎస్ఐ రఘునాథ్

జెడ్‌పిటిసి ప్రసన్నలక్ష్మి ఎంపిక

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

కేంద్ర పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రెండ్రోజుల పాటు ఢిల్లీలో నిర్వహించిన వర్క్‌షాపులో ఆత్మకూరు జెడ్‌పిటిసి పెమ్మసాని ప్రసన్నలక్ష్మి పాల్గొన్నారు. రాష్ట్రం తరపున జిల్లా నుండి జెడ్‌పి చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ ఆత్మకూరు జెడ్‌పిటిసి పెమ్మసాని ప్రసన్నలక్ష్మిని వర్క్ షాపునకు ఎంపిక చేసి ఢిల్లీకి పంపించారు. ఈ సందర్భంగా జెడ్‌పిటిసి మాట్లాడుతూ పంచాయతీరాజ్ వ్యవస్థలో మహిళా సాధికారత, మహిళా భాగస్వామ్యం, మహిళా సహకారం, మహిళ హక్కులు తదితర అంశాలపై అవగాహన, చర్చించేందుకు ఈ వేదికలో పాల్గొన్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని కల్పించిన ఆత్మకూరు మాజీ ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి, జెడ్‌పి చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

భూ రిజిస్ట్రేషన్‌కు దరఖాస్తులు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల్లో ఇళ్లు నిర్మించుకున్న వారు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి ముందుకు రావాలని తహశీల్దారు కృష్ణప్రసాద్ తెలిపారు. 6యేళ్ల ముందు నుంచి నిరభ్యంతర కర భూముల్లో ఆర్‌సిసి స్లాబుతో లేదా రేకులతో ఇళ్లు నిర్మించుకుని నివాసం ఉంటున్న వారు రెగ్యులరైజ్ చేసుకోడానికి ఆధారాలతో మీసేవ, గ్రామ సచివాలయాల ద్వారా డిసెంబర్ 31వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. గుడిసెలు, తాటాకు పూరిళ్లకు ఇది వర్తించదన్నారు. 150 గజాల వరకు ఉచితంగా క్రమబద్ధీకరణ చేస్తామని, రిజిస్ట్రేషన్ ఫీజు సైతం చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. 151 నుంచి 300 గజాల్లోపు అయితే బేసిక్ ధరలో 15శాతం, రిజిస్ట్రేషన్ ఫీజులో 50శాతం చెల్లించాలన్నారు. లేఅవుట్లు, కాలువలు, నదీ ప్రవాహ గట్లు, నిర్దేశిత స్థలాలు, జలవనరులకు సంబంధించిన వాటిల్లో క్రమబద్ధీకరణ చేయబోరన్నారు. అర్హత కలిగిన వారి తుది జాబితాను ఆర్‌డిఒకు పంపిస్తామని, అర్హుల జాబితా ఖరారైన తర్వాత ఆ వివరాలను ఆ ప్రాంత సబ్‌రిజిస్ట్రార్లు, జిల్లా రిజిస్ట్రార్లకు పంపుతారని తెలియజేశారు. అర్హత కలిగిన ప్రతిఒక్కరూ ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.

పోలేరమ్మ జాతర

ప్రజాశక్తి-విడవలూరు : మండల పరిధిలోని ముదివర్తి గ్రామంలో వెలసి ఉన్న పోలేరమ్మ అమ్మజాతరను పురస్కరించుకుని మంగళవారం మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి గ్రామస్తుల ఆహ్వానంతో ఆలయానికి చేరుకుని అమ్మవారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ దేవత పోలేరమ్మ తల్లి చల్లని దీవెనలతో గ్రామ ప్రజల ఆశీర్వాదంతో వైసిపి ప్రభుత్వం బలోపేతానికి కృషి చేస్తామన్నారు ప్రజల గుండెల్లో జగన్మోహన్ రెడ్డి చిరస్థాయిగా నిలిచిపోయాడని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్ద వైస్సార్సీపీ సీనియర్ నాయకులు కోడూరు వెంకట సుబ్బారెడ్డి, పూండ్ల అచ్యుత రెడ్డి, కాటంరెడ్డి నవీన్ రెడ్డి,కోడూరు లక్ష్మీనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

ఆదివారం సెలవును రద్దు చేయాలనుకోవడం అవివేకం

ప్రజాశక్తి -కావలి

ఆదివారం సెలవివ్వడం బ్రిటీష్ - పాశ్చాత్య సంస్కృతిగా సరికొత్త ఆలోచన వచ్చిన ప్రధాని ఆదివారం సెలవును స్వాతంత్ర్యం వచ్చిన ఇన్ని ఏడు దశాబ్దాల తర్వాత రద్దుచేయాలనే నిర్ణయానికి రావడం అవివేకమని మహిళా సామాజిక కార్యకర్త, విశ్రాంత ప్రధానోపాధ్యాయిని చాకలకొండ శారద ప్రకటనలో ఖండించారు. దశాబ్దాల కొద్దీ ఆదివారం సెలవుకు ప్రభుత్వ, ప్రయివేట్ విద్యాలయాలు, కార్యాలయాలు, సాఫ్ట్‌వేర్ రంగంలోనూ అలవాటు పడిపోయారు. దానిలో 'సనాతన ధర్మ ప్రతిష్ట 'మతపర' ఆలోచన ప్రధానికి వచ్చిందేమోనని వ్యాఖ్యానించారు. ఇప్పుడు ఆదివారం బదులు శుక్ర, శనివారాల్లో ఏదో ఒకరోజు సెలవివ్వాలని ఆయన ఆలోచనేమోనన్నారు. మతాలకు అతీతంగా దేశప్రజలంతా 'ఆదివారం సెలవు' కోసం ఎదురుచూస్తూ, వ్యక్తిగత కుటుంబ ప్రణాళికను సిద్ధం చేసుకోడానికి ఆదివారం కోసం ఎదురు చూస్తుంటారన్నారు. క్రిస్టియన్స్ ఏసుప్రభువును ప్రార్థించేందుకు చర్చిలకు వెళ్లకుండా ఆదివారం సెలవును రద్దు చేస్తున్నారా.. అని ప్రశ్నించారు. క్యాలెండర్లన్నీ తదనుగుణంగానే తయారవుతుంటాయన్నారు. ఆదివారం సెలవు రద్దయితే, ఇక ఏ వారాన్ని సెలవుగా మారుస్తారో.. తెలియక అన్ని వర్గాల ప్రజల్లో ఆందోళనగా ఉందన్నారన్నారు. ప్రజాభిప్రాయానికి ప్రజాస్వామ్యంలో ఉన్న విలువను గుర్తించి 'ఆదివారం సెలవు రద్దు' ఆలోచనను చట్టసభల్లో చర్చలు జరపాలని ఆమె సూచించారు. పత్రికా - ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియాల ద్వారా అత్యధిక ప్రజాభిప్రాయాన్ని తీసుకుని గానీ, 'ఆదివారం సెలవు రద్దు' చేయరాదని ఆమె అభిప్రాయపడ్డారు. ఇలా కుల మతాలు సనాతన ధర్మ పునరుద్ధరణ అంటూ చేసే మార్పులు భారతీయ సమగ్రతకు, సమైక్యతకు, భారతీయ వైవిధ్య సంస్కృతికి భంగం కలిగించరాదన్నారు. దేశాన్ని అభివృద్ధి పథంలో పయనింపజేసే మార్పులు అందరకు ఆమోదయోగ్యం అవుతాయన్నారు.

రవాణా శాఖ విధానాలు పాటించాలి

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో ద్విచక్ర వాహన చోదకులు, కార్లు, ఆటోలు నడిపే వారు తప్పనిసరిగా రవాణా శాఖ సూచించిన విధి విధానాలు పాటించాలని కోవూరు ఎస్ఐ రంగనాథ్ గౌడ్ తెలిపారు. కోవూరులోని ఇనమడుగు సెంటర్లో మంగళవారం వాహనాల తనిఖీ కార్యక్రమాన్ని ట్రైనీ డిఎస్‌పి శివప్రియతో కలిసి చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహన చోదకులు వారి వారి వాహనంలో సరైన పత్రాలతో పాటు వేగ నియంత్రణ పాటించాలన్నారు. అదేవిధంగా కోర్టు ఆదేశాల ప్రకారం మార్చి 1వ తేది నుంచి రవాణా శాఖకు సంబంధించి చలానాల మొత్తం భారీగా పెంచారన్నారు. తప్పనిసరిగా ప్రతి ద్విచక్ర వాహన చోదకుడు హెల్మెట్ ధరించాలన్నారు. లేనిపక్షంలో వెయ్యి రూపాయల వరకు జరిమానా విధించే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా మోటార్ సైకిళ్ళ, వింత వింత శబ్దాలతో సైరెన్లు ఏర్పాటు చేసుకోవడం, ఆటో డ్రైవర్లు మితిమీరిన వేగంతో ప్రయాణించడం వంటివి నిషేదమన్నారు. అటువంటి వారిపై చలానాలు విధించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎఎస్ఐ సత్యనారాయణ, పోలీసులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

సాంబశివ ఛారిటబుల్ ట్రస్టు అధినేత, నిత్యాన్నదాత కంచి పరమేశ్వరరెడ్డి తన దాతృత్వ సేవలను కొనసాగిస్తున్నారు. మున్సిపల్ పరిధిలో ఇటీవల కుటుంబ సభ్యులను కోల్పోయిన ఐదుగురు కుటుంబ సభ్యులకు ఒక్కో కుటుంబానికి రూ.10వేల వంతున మంగళవారం ఆర్థికసాయం అందజేశారు. 14వ వార్డు పరిధిలోని షేక్ బీబీజాన్, అరికొండ రమణయ్య, 15వ వార్డుకు చెందిన షేక్.అమీర్‌జాన్, 16వ వార్డుకు చెందిన పిడుగు వెంకటేష్, 23వ వార్డుకు చెందిన మోపూరు నరసమ్మలు ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాలకు కంచి పరమేశ్వరరెడ్డి పరామర్శించి తమ ట్రస్టు తరపున ఒక్కో కుటుంబానికి రూ.10వేల వంతున ఐదు కుటుంబాలకు రూ.50వేలు అందచేశారు. ఆయనవెంట ట్రస్టు సభ్యులు రాంపల్లి ప్రసాద్ రెడ్డి, అచ్చోలు నరసింహారెడ్డి తదితరులున్నారు.

బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతి

ఆర్.ఓ.సి.నెం.18/A1/2023 **వేలము ప్రకటన** తేది: 03-03-2025

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతికి చెందిన ఈ క్రింది షెడ్యూలులో కనబరిచిన తాత్కాలిక తిరునాళ్ళ అంగళ్ళు మరియు ఇతరములను తేది: 12-03-2025 బుధవారం ఉదయం గం॥ 11.00 లకు బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతి కార్యాలయము నందు బహిరంగ వేలములు జరుపబడును. సదరు వేలములో పాల్గొనదలచిన వారు ఆయా వివరములకు ఎదురుగా పొందుపరచిన దరావత్తు రుసుము చెల్లించి వేలము నందు పాల్గొనవచ్చును. మరియు సదరు వేలములో పాల్గొనదలచిన వారు ఈ క్రింది కనబరచిన వివరముల ప్రకారము ఆస్తి విలువ ధ్రువీకరణ పత్రములు, ఇండ్లపై నగర పంచాయతి కమిషనర్ వారి వద్ద నుండి భూములపై తహశీల్దార్ వారి కార్యాలయము నుండి మరియు సదరు ఆస్తిపై గత 13 సంవత్సరముల నుండి ఎలాంటి తాకట్టు లేవని సంబంధిత సబ్ రిజిస్ట్రార్ వారి కార్యాలయము నందు ఇ.సి. ధ్రువీకరణ పత్రము పొందవలయును. ఆస్తి లేని వారు సదరు మొత్తము నగదుగా చెల్లించి వేలము పాటలో పాల్గొనవలయును. వేలములో పాక్షికముగా గానీ, వాయిదా వేయుటకు లేక రద్దు పరచుటకు నగర పంచాయతికి అధికారము కలదు. ఇతర వివరములు కార్యాలయపు పనివేళలో అడిగి తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు

వ.సం.	వివరములు	ఆస్తి విలువ	ధరావత్తు
1.	బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతి పరిధిలో శ్రీరామ నవమి సందర్భంగా నగర పంచాయతి లోని శ్రీ కోదండరామస్వామి వారి బ్రహ్మోత్సవ సమయములో తేది: 05-04-2025 నుండి 15-04-2025 వరకు పబ్లిక్ రోడ్డు మార్జిన్లలో తాత్కాలిక తిరునాళ్ళ అంగళ్ళు వేసుకొను వారి నుండి రుసుము వసూలు హక్కు వేలము జరుపుటకు	రూ.1,00,000/-	రూ.50,000/-

గమనిక : అనివార్య కారణముల వలన వేలములు జరుగు తేదీన ప్రభుత్వం వారు శెలవు దినముగా ప్రకటించిన యెడల మరుసటి కార్యాలయము పనిచేయు రోజున వేలములు నిర్వహించబడును.

సం/- కమిషనర్, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతి

In The Court of The Principal Civil Judge (Junior Division), Kavali

O.S.NO: 70/2023

Between :
Padarthi Venkateswarlu - వాది
Vs
Amasala Raja Ramesh Babu - ప్రతివాది

To,
Amasala Raja Ramesh Babu,
S/o **Koteswararao,** Hindu, aged about 43years, Resident of Maddurupadu, Kavali. SPSR Nellore (Dist). అనువారికి,

ఈ నంబరున వాది మీపై దావా దాఖలు చేసుకొని ఉన్నందున మీకు నోటీసు నిమిత్తం వాయిదా **తేది:07-03-2025** కి. వేసివున్నారు. కావున మీరు ఆ దినం **పగలు 10.30 గం ॥లకు** పైకోర్టు వారి ఎదుట మీరుగాని, మీ వకీలు ద్వారా గాని హాజరై, మీకు గలఅక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల మీ పరోక్షమందు ఎక్స్ పార్టీగా తీర్మానించ బడును.

వాయిదా తేది: **07-03-2025**

ఇట్లు
K.Chakrapani
వాది తరుపున్యాయవాది, కావలి.
సెల్: **9885215194**